## ఈఎస్ఐ బోధనాస్పత్రిలో మొరాయించిన లిఫ్ట్

- ఐదవ అంతస్తులో ఇరుక్కుపోయిన రోగులు
- అరగంట పాటు టెన్షన్
- ఎమర్జెన్సీ బెల్ ప్రెస్ చేసినా స్పందన నిల్
- 100కు డయల్ చేయడంతో స్పందించిన అగ్నిమాపక సిబ్బంది



లిఫ్టులో ఇరుక్కుపోయిన రోగి, చిన్నారిని బయటకు తీసిన దృశ్యం

**అమీర్‌పేట:** సనత్‌నగర్ ఈఎస్ఐ మెడికల్ కళాశాల బోధన ఆస్పత్రి మంగళవారం లిఫ్టులో ఇరుక్కుని రోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆస్పత్రిలోని ఏడో అంతస్తు నుంచి కిందకు వస్తుండగా 5వ అంతస్తు మధ్యలో లిఫ్టు ఒక్కసారిగా నిలిచిపోయింది. చాలా సేపటి వరకు అది తెరుచుకోలేదు. ఈ సమయంలో లిఫ్టులో ఓ రోగితో పాటు మరో ఆరుగురు ఉన్నారు. వీరిలో రెండు నెలల చిన్నారి కూడా ఉంది. సుమారు అర గంట పాటు లిఫ్టు తెరుచుకోని కారణంగా రోగితో పాటు చిన్నారికి ఊపిరి ఆడలేని పరిస్థితి నెలకొంది. లిఫ్టులో ఉన్న ఎమర్జెన్సీ బెల్ కొట్టినప్పటికీ ఎవరు సకాలంలో రాకపోవడంతో లిఫ్టులో ఉన్న వారు తీవ్ర ఆందోళన చెందారు. అందులోని వ్యక్తులే 100 కు డయల్ చేశారు. వారు సనత్‌నగర్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం చేరవేయడంతో అక్కడికి చేరుకున్న సిబ్బంది రాడ్ సాయంతో లిఫ్టుడోర్‌ను తెరిచి అందులో ఉన్న వారిని సురక్షితంగా బయటకు తీశారు. వృద్ధుడైన రోగి కొంత అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అత్యవసర విభాగానికి తరలించి వైద్యం అందించారు. ఎక్కువగా రోగులు ఉపయోగించే లిఫ్టులో అధికారులు కనీసం ఆపరేటర్‌ను కూడా పెట్టకపోవడం ఏమిటని రోగుల సహాయకులు ప్రశ్నించారు. ఏదైనా కారణంచేత లిఫ్టు ఆగిపోతే వెంటనే స్పందించే విధంగా సిబ్బందిని నియమించాలని కోరారు. దీనిపై ఫైర్ అధికారులను వివరణ కోరగా సాంకేతిక లోపం కారణంగానే లిఫ్టు తెరుచుకోలేదని అగ్నిమాపక అధికారి తెలిపారు. నిర్వహణ కూడా సరిగాలేదని ఆసుపత్రి అధికారులకు తెలిపామన్నారు. ఆసుపత్రి అయినందున సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం టెక్నికల్ సిబ్బంది ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు.



ఇనుపరాడ్ సాయంతో లిఫ్టును తెరిచేందుకు ప్రయత్నిస్తున్న ఫైర్ అధికారులు

## ఆగ్రోకెమ్ కంపెనీలో తనిఖీలు



ఉప్పల్ పారిశ్రామిక వాడలోని ఆగ్రోకెమ్ కంపెనీలో తనిఖీలు చేస్తున్న వ్యవసాయ అధికారులు

**ఉప్పల్:** ఉప్పల్ పారిశ్రామిక వాడలోని నాగనంది ఆగ్రోకెమ్ బయోస్ కంపెనీలో అగ్రికల్చర్ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం తనిఖీ అధికారి బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయానికి సంబంధించిన చీడ పీడల నివారణ, పురుగుల మందులను ఈ కంపెనీలో తయారుచేస్తారు. అయితే నిబంధనలు పాటిస్తున్నారా లేదా తెలుసుకోవడానికి తనిఖీలు చేసి శాంపిల్స్‌ను సేకరించినట్లు అధికారులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అయితే అధికారులు తనిఖీలు చేస్తున్న సమయంలో ముందే సమాచారం అందుకున్న కంపెనీ యజమాని ఇతర గోదామ్‌లకు తాళాలు వేసి వెళ్లిపోయినట్లు సమాచారం. తనిఖీల్లో అధికారులు తులసీరామ్, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న సీఎం సతీమణి



పూజల్లో పాల్గొన్న సీఎం సతీమణి శోభ

**బంజారాహిల్స్:** శ్రీనగర్‌కాలనీలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సతీమణి శోభ మంగళవారం ఉదయం 5 గంటలకు శ్రీవారిని దర్శించుకున్నారు. తెల్లవారుజామున ఆలయానికి విచ్చేసిన ఆమె విశేషపూజలు జరిపారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ద్వాదశి రోజున ఆమె వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

**ఆంధ్రా బ్యాంక్**
స్పెషలైజ్డ్ అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్
3వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్స్, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్-500095
ఇ-మెయిల్: bm1204@andhrabank.co.in, ఫోన్: 040-23468622, 040-23468623

**స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.**

ఆంధ్రా బ్యాంక్‌కు తనఖాపెట్టబడిన/ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి ఆంధ్రా బ్యాంక్ అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనంలోకి తీసుకోబడినది, అది రుణగ్రహీత: **మెసర్స్ నవనిధి ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, నమోదిత మరియు వ్యాపార చిరునామా:** ప్లాట్ నం.21, IDA మల్లాపూర్, IE నాచారం, హైదరాబాద్-500076. **గ్యారంటార్లు మరియు తనఖాదార్లు: (శ్రీమతి ఎ.వి నాగమణి (మరణించారు),** ప్రాతినిధ్యం వహించు ఆమె న్యాయవారసులు: **1. శ్రీ అడితె రామనాథ శాస్త్రి, 2. శ్రీమతి చల్లా సునిత, 3. మిస్ మునుకుంట్ల శ్రీనిధి, 4. శ్రీ అడితె వెంకట సత్య అనంత్). శ్రీ అడితె రామనాథ శాస్త్రి (మేనేజింగ్ డైరెక్టర్),** తండ్రి అడితె సత్యనారాయణ, ఇ.నం.2-2-1144/25/A/1, ముషీరాబాద్, న్యూ నల్లకుంట, హైదరాబాద్-500044, తెలంగాణ. **శ్రీమతి చల్లా సునిత (డైరెక్టర్),** తండ్రి అడితె రామనాథ శాస్త్రి, భర్త శ్రీ వెంకట సూర్య అన్నపూర్ణయ్య చల్లా, ఇ.నం.2-2-1137/A/ఎ, న్యూ రామాలయం వీధి, మదర్ డెయిరీ ఎదురుగా, న్యూ నల్లకుంట, హైదరాబాద్-500044, తెలంగాణ. **శ్రీమతి మునుకుంట్ల శ్రీనిధి, (పాతినిధ్యం వహించు ఆమె జీపిఎ హోల్డర్ శ్రీ అడితె వెంకట సత్య అనంత్ తండ్రి అడితె రామనాథ శాస్త్రి),** తండ్రి అడితె రామనాథ శాస్త్రి, భర్త శ్రీ ఎం.సాయిఫణి విశ్వానాథ్, ఇ.నం.2-2-1144/25/A/1, న్యూ రామాలయం సమీపాన, న్యూ నల్లకుంట, ముషీరాబాద్, హైదరాబాద్-500044, తెలంగాణ. **శ్రీ అడితె వెంకట సత్య అనంత్,** తండ్రి అడితె రామనాథ శాస్త్రి, ఇ.నం.2-2-1144/25/A/1, న్యూ రామాలయం సమీపాన, న్యూ నల్లకుంట, హైదరాబాద్-500044, తెలంగాణ వారి నుండి ఆంధ్రా బ్యాంక్‌కు ఉన్న బకాయి మొత్తం తేది **31.10.2017** నాటికి **రూ. 13,19,05,427.76 (పదమూడు కోట్ల పందొమ్మిది లక్షల ఐదు వేల నాలుగు వందల ఇరవై ఏడు రూపాయల డెబ్భై ఆరు పైసలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు చార్జీలను రాబట్టుకొనుటకు **24.01.2020**న **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడే ఆవిధంగానే", "ఉన్నది ఉన్నట్లుగా",** మరియు **"అక్కడ ఏమున్నదో అదే స్థితిలో"** విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

రిజర్వు ధర మరియు బయానా దిగువ విధంగా ఉన్నాయి: కనీస బిడ్ గుణాంకాలు సర్కారు ధరలో 1% ఉంటాయి.

**ఆస్తి షెడ్యూలు**

**శ్రీమతి వెంకట నాగమణి (మరణించారు)** ప్రాతినిధ్యం వహించు న్యాయవారసులు: **(1. మునుకుంట్ల శ్రీదేవి భర్త శ్రీ ఎం.సాయిఫణి విశ్వానాథ్, 2. చల్లా సునిత, భర్త శ్రీ వెంకట సూర్య అన్నపూర్ణయ్య చల్లా, 3. అడితె వెంకట సత్య అనంత్ తండ్రి అడితె రామనాథ శాస్త్రి, 4. అడితె రామనాథ శాస్త్రి తండ్రి అడితె సత్యనారాయణ)**లకు చెందిన, తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, మల్కాజ్‌గిరి, శివపురి, సర్వే నం.లు. 8/1, 15 మరియు 16, ప్రెమిసెస్ నం.24-16 కలిగిన ప్లాట్ నం.63 మరియు 64లోని డోర్ నం.24-7/69/1/F503, వైష్ణవి రెసిడెన్సీ (ఉత్తరం బ్లాక్)లోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నం.503, 4వ అంతస్తు, విస్తీర్ణం సూపర్ ప్లింత్ ఏరియా 860.00 చ.అ. (బాల్కనీలు, కామన్ ఏరియాలు మరియు 50 చ.అ.ల స్కూటర్ పార్కింగ్ ఏరియా సహా)తో పాటు 20.00 చ.గ.ల అవిభాజ్య వాటా 1090.75 చ.గ.ల మొత్తంలో, మరియు సరిహద్దులు: **తూర్పు:** ఫ్లాట్ నం.504 మరియు 6'-00" వెడల్పు కారిడార్, **పశ్చిమం:** ఖాళీ, **ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** ఫ్లాట్ నం.502.

**రిజర్వు ధర: రూ.19,07,000/-** **బయానా: రూ.1,90,700/-**

బ్యాంక్‌కు తెలిసిన మేరకు ఆస్తిపై తాకట్టు రుణభారాలు లేవు. **అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం www.andhrabank.co.in, www.tenders.gov.in మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ www.antaressystems.com, www.tenderwizard.com/ANB లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి.**

**తేది: 04.01.2020**
**ప్రదేశం: హైదరాబాద్**
సం/- (ఇ.శ్రీనివాస రెడ్డి) చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ఆంధ్రాబ్యాంక్, స్పెషలైజ్డ్ అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్

## 'ఆ' చిత్రం స్పెషల్ ఎఫెక్ట్స్‌కు జాతీయ అవార్డు




**జూబ్లీహిల్స్:** ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో విభిన్న చిత్రంగా ప్రశంసలు అందుకున్న 'ఆ' చిత్రానికి స్పెషల్ ఎఫెక్ట్స్ విభాగంలో జాతీయ ఉత్తమ చిత్రం అవార్డు దక్కింది. ఈ మేరకు ఇటీవల డిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతులమీదుగా అవార్డు అందుకున్నట్లు స్పెషల్ ఎఫెక్ట్స్ సృష్టించిన సృష్టి క్రియేటివ్ స్టూడియో వ్యవస్థాపకుడు, ఎండీ రమేష్ కోనేరు పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన అవార్డు, ప్రశంసాపత్రాన్ని ప్రదర్శించారు. స్పెషల్ ఎఫెక్ట్స్ విభాగంలో తెలుగు సినిమాను అంతర్జాతీయ స్థాయిలో నిలపడానికి నిరంతరంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అవార్డు రావడానికి సహకరించిన తన టీమ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## పెట్రోల్, డీజిల్ ధరలు పైపైకి..!

**సాక్షి, సిటీబ్యూరో:** పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ ఎగబాకుతున్నాయి. పశ్చిమాసియా ప్రాంతాలైన అమెరికా, ఇరాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ప్రభావం అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలపై పడింది. దీంతో గత పది రోజులుగా పెట్రోల్, డీజిల్ ధరలకు రెక్కలు వచ్చాయి. ఫలితంగా పెట్రోల్, డీజిల్‌పై ఒక్క రూపాయి వరకు పెరిగినట్లయింది. దీంతో మంగళవారం నాటికి హైదరాబాద్‌లో పెట్రోల్ లీటర్ ధర రూ.80.54 పైసలు, డీజిల్ లీటర్ ధర రూ.75 లకు చేరింది. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమెరికా, ఇరాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ప్రభావం అంతర్జాతీయంగా క్రూడాయిల్‌పై పడి పెట్రోల్, డీజిల్ ధరలు రూ.100కు చేరువయ్యే అవకాశాలున్నాయి విశ్లేషకుల అంచనా వేస్తున్నారు. ఇదే జరిగితే మధ్యతరగతి ప్రజలపై భారం తీవ్రంగా పడే అవకాశం ఉంది. అలాగే నిత్యావసరాల ధరలూ పెరుగుతాయి.

## ఆర్అండ్‌బీ ఇంజినీర్ల డైరీ ఆవిష్కరణ



డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

**బంజారాహిల్స్:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతనిస్తున్నదని రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం బంజారాహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో తెలంగాణ ఆర్ అండ్ బీ ఇంజినీర్లు రూపొందించిన 2020 నూతన సంవత్సర డైరీని ఆయన ఆవిష్కరించారు. ఉద్యోగులు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చే విధంగా పనితీరుతో ఆకట్టుకోవాలన్నారు. తెలంగాణ ఆర్ అండ్ బీ ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.బాలరాజు, ప్రధాన కార్యదర్శి కె.కిరణ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.రవికుమార్, కోశాధికారి మనోహర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల సంఘం...



కేలండర్ ఆవిష్కరిస్తున్న అల్లం నారాయణ తదితరులు

**పంజగుట్ట:** ఆర్ఎంపీ, పీఎంపీ, కమ్యూనిటీ పారామెడిక్స్, అనుభవ వైద్యుల సంఘం నూతన సంవత్సర కేలండర్‌ను మంగళవారం ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఆవిష్కరించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ వాటర్ రిసోర్స్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్, తెలంగాణ వైద్య విజ్ఞాన పరిషత్ అడిషనల్ కమిషనర్ జూపల్లి రాజేందర్, సంఘం అధ్యక్షులు ఎస్.వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శివరాజు, గ్రేటర్ అధ్యక్షులు మహ్మద్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీ, పీఎంపీ వెబ్‌సైట్‌ను సైతం ప్రారంభించారు.

## పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో...



డైరీని ఆవిష్కరిస్తున్న సంఘం ప్రతినిధులు

**గన్‌ఫౌండ్రీ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రెజరీస్ శాఖ జాయింట్ డైరక్టర్ ఎం.పద్మజ మాట్లాడుతూ... సీనియర్ సిటిజన్స్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అఖిల భారత పెన్షనర్స్ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ జి.పూర్ణచంద్రరావు మాట్లాడుతూ... జాతీయ, రాష్ట్ర స్థాయిలో పెన్షనర్స్ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి జయరాజ్, కాళోజి ఫౌండేషన్ అవార్డు గ్రహీత వేణు సంకోజు, రాష్ట్ర పెన్షనర్స్ జేఏసీ చైర్మన్ కె.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.